క్లుప్తంగా

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



సర్పంచ్ మంగమ్మకు చెక్కు అందజేస్తున్న కన్వీనర్ నారపురెడ్డి

దొనకొండ: మండలంలోని పెదన్నపాలెం పంచాయతీ సర్పంచ్ మిండాల మంగమ్మ భర్త నాగయ్య అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ రూ.5 లక్షలు మంజూరైంది. ఈ సందర్భంగా గురువారం మండల కన్వీనర్ కందుల నారపురెడ్డి.. నాగయ్య కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేశారు. ఎంపీటీసీ ఆది సుబ్బారావు, ఎమ్మెల్యే సహాయకుడు భాస్కరరెడ్డి పాల్గొన్నారు.

పొదిలి ఉపాధ్యాయునికి డాక్టరేట్



అనిల్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఎంఈఓలు, ఉపాధ్యాయులు

పొదిలి రూరల్: పొదిలి మండలంలోని ఈగలపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో జీవశాస్త్రం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మోక్షగుండం అనిల్‌కుమార్‌కు ఆంధ్ర విశ్వ విద్యాలయం పీహెచ్‌డీ ప్రదానం చేసింది. రసాయన శాస్త్ర విభాగంలో 'గ్రీన్ హైడ్రో థర్మల్ సింథసిస్ స్ట్రక్చరల్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ మెటల్ ఆక్సైడ్ నానో పార్టికల్స్ అండ్ దెయిర్ బయోలాజికల్ అప్లికేషన్ అండ్ ఫొటో కాటలైటిక్ ఆక్టివిటీస్' అనే అంశంపై 2022లో చేసిన పరిశోధనకుగాను డాక్టరేట్ పట్టా ప్రకటించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్‌ను గురువారం పాఠశాలలో ఎంఈఓలు ఎం.శ్రీనివాసులు, పి.నాగలక్ష్మి, హెచ్‌ఎం నరసారెడ్డి, రామాంజనేయులు, బీవీ రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు.

18 మద్యం బాటిళ్లు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న ఎస్సై కోటేశ్వరరావు

మార్కాపురం: నివాస ప్రాంతాల్లో అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని గురువారం అరెస్టు చేసినట్లు పట్టణ ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు. పూలసుబ్బయ్య కాలనీలోని ఆర్చి వద్ద ఉన్న ఒక ఇంటిలో ఉప్పుతుల పాండు మద్యం అమ్ముతున్నాడన్న సమాచారం రావడంతో తనిఖీ చేసి 18 బాటిళ్లను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు. అక్రమంగా మద్యం అమ్మేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

గిద్దలూరు రూరల్: మండలంలోని ఉయ్యాలవాడలో మద్యం బాటిళ్లను అక్రమంగా నిల్వ ఉంచి విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఎస్‌ఐ మహేష్ కథనం ప్రకారం.. గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారని సమాచారం అందడంతో పోలీసులు సోదాలు చేశారు. ఆ వ్యక్తి వద్ద మద్యం బాటిళ్లను గుర్తించి అతడిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

జీవాల పెంపకంలో జాగ్రత్తలు తప్పనిసరి

చీరాల టౌన్: పాడి పశువుల పెంపకంలో, జీవాల ఆరోగ్యం పట్ల పశుపోషకులు జాగ్రత్తగా ఉండటం వలన జీవాలకు సీజనల్ వ్యాధులు దరిచేరవని పశువైద్యులు పావని సూచించారు. గురువారం మండలంలోని ఈపురుపాలెం గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి 29 గేదెలకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు, 26 గేదెలకు చూడి పరీక్షలు, 50 గొర్రెలకు నట్టల నివారణ మందులు, 18 దూడలకు, పాడి పశువులు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా పశువైద్యురాలు పావని మాట్లాడుతూ రైతులకు వ్యవసాయం, పశువుల పెంపకం ముఖ్యమైనవన్నారు. పాడి పశువుల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవడంతో పాటుగా క్రమం తప్పకుండా చూడి పరీక్షలు చేయించాలన్నారు. కార్యక్రమంలో పశువైద్యశాల సిబ్బంది, పశుపోషకులు పాల్గొన్నారు.

నేడు క్యాన్సర్‌పై వైద్య శిబిరం

చీరాల రూరల్: ఒంగోలు హెచ్‌సీజీ ఎంఎన్‌ఆర్ క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం చీరాల ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణుడు డాక్టర్ ఆర్వీ రఘునందన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. చీరాల, పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

క్రీడలపై విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలి



గొట్లగట్టులో ఖోఖోలో తలపడుతున్న విద్యార్థులు



మార్కాపురంలో కబడ్డీ ఆడుతున్న మహిళలు



గిద్దలూరు: కేఎస్‌పల్లెలో వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

గిద్దలూరు రూరల్: విద్యార్థులకు ఆటల పోటీలపై ఆసక్తిని పెంపొందించాలని ఎంఈఓ జింకా వెంకటేశ్వర్లు అన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని అంబవరం, కె.ఎస్.పల్లె, సంజీవరాయుడుపేట, ఉయ్యాలవాడ గ్రామాల్లో నిర్వహించే ఆటల పోటీలను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో మంచి ప్రావీణ్యం సాధించేలా తయారు చేయాలన్నారు. నగర పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో పట్టణంలోని ఆదర్శ బీఈడీ కళాశాల ప్రాంగణంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈఓఆర్డీ చెన్నారావు పాల్గొన్నారు.

తాళ్లూరు (ముండ్లమూరు): గ్రామీణ క్రీడాకారుల్లో మనోధైర్యాన్ని పెంచేందుకు ఆడుదాం.. ఆంధ్రా ఆటల పోటీలు దోహదపడతాయని ఎంపీడీఓ కె.యుగకీర్తి తెలిపారు. స్థానిక హైస్కూల్లో జరుగుతున్న ఆడుదాం.. ఆంధ్రా ఆటల పోటీలను ఆమె గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె క్రీడాకారులతో మాట్లాడుతూ పేర్లు నమోదు చేపించుకున్న ఆటగాళ్లు తప్పని సరిగా పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. గ్రామాల్లో క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గెలుపొందిన వారికి బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని పలు సచివాలయాల్లో జరుగుతున్న పోటీలను ఎంఈఓ సుబ్బయ్య, ఈఓఆర్డీ రాజు, తహసీల్దార్ కేఎస్ ప్రసాద్ పరిశీలించారు.

కంభం: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికి తీసి వారిని ప్రోత్సహిస్తోందని ఎంపీడీఓ ప్రసాద్‌బాబు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం క్రికెట్, కబడ్డీ పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, కార్యదర్శి బ్రహ్మయ్య, సర్పంచ్ పల్నాటి బోడయ్య, స్టూడెంట్ వింగ్ జిల్లా జాయింట్ సెక్రటరీ వేశపోగు మధు, బొల్లు రాములు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: అన్ని సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు మూడో రోజూ ఉత్సాహంగా కొనసాగాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నాలుగు సచివాలయాల పరిధిలోని క్రీడాకారులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి మోహనరావు, ఫిజికల్ డైరెక్టర్ పి.రామానాయక్ పాల్గొన్నారు.

పెద్దారవీడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను గురువారం పీఈటీలు నిర్వహించారు. సానికవరం సచివాలయం పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రికెట్ పోటీలు జరిగాయి. రామాయపాలెం టీమ్, సానికవరం టీమ్‌ల మధ్య క్రికెట్ ఫైనల్ పోటీ నిర్వహించగా సానికవరం టీమ్ సభ్యులు విజేతలుగా నిలిచారు. సర్పంచ్ మూల వెంకట రమణారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు పోటు గంగయ్య, సోషల్ మీడియా కన్వీనర్ ఒద్దుల లక్ష్మీరెడ్డి, సచివాలయ ఉద్యోగి గొట్టం దిబ్బారెడ్డి పాల్గొన్నారు.

దొనకొండ: మండలంలోని అన్ని పంచాయతీ సచివాలయాల్లో 3వ రోజు గురువారం ఆడుదాం ఆంధ్రా జోరుగా సాగింది. ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో యువకులు ఉత్సాహంగా ఆటలు ఆడారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆటల పోటీలను తిలకించారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా పోటీలు

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ఎస్‌వీకేపీ కళాశాల ఆవరణ, ఇండోర్ స్టేడియం, అన్ని సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్రా పోటీలు ఉత్సాహంగా సాగాయి. వాలీబాల్, క్రికెట్, ఖోఖో, కబడ్డీ, బ్యాడ్మింటన్ పోటీల్లో యువతీ యువకులు, విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటారు. పోటీలను మున్సిపల్, సచివాలయం అధికారులు, సిబ్బంది పర్యవేక్షించారు.

కొనకనమిట్ల: మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో గురువారం ఖోఖో, క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీలను ఎంపీడీఓ అద్దంకి శ్రీనివాసమూర్తి, తహసీల్దార్ షాజిదా, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, సొసైటీ చైర్మన్లు ఉడుముల కాశిరెడ్డి, కామసాని వెంకటేశ్వరరెడ్డి పర్యవేక్షించారు. గ్రామాల్లో పోటీలను ప్రజలు ఆసక్తిగా తిలకించారు.



పెద్దారవీడు: విజేతగా నిలిచిన సానికవరం క్రికెట్ టీమ్



గొట్లగట్టులో క్రికెట్ పోటీలు ప్రారంభం



దొనకొండ: కబడ్డీ ఆడుతున్న యువకులు



పెద్దదోర్నాలలో క్రికెట్ మ్యాచ్



కంభం: క్రీడామైదానంలో క్రికెట్ ఆడుతున్న యువకులు



తాళ్లూరు: ఖోఖో ఆడుతున్న మహిళలు

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలి



మాట్లాడుతున్న శైలజ

కొనకనమిట్ల: రైతులు ఆధునిక పద్ధతులు పాటించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి ఏ.శైలజ సూచించారు. గురువారం మండలంలోని చినారికట్ల, మునగపాడు రైతు భరోసా కేంద్రాల పరిధిలోని రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు విధానం, ప్రయోజనాలు, వ్యయసాయశాఖ ద్వారా అందించే పథకాలను ఆమె వివరించారు. సమగ్ర ఎరువులు, యాజమాన్యం, సమగ్ర పురుగుల యాజమాన్య పద్ధతులు, కంది, పత్తి, అలసంద, మినుము, శనగ, పొగాకు, మిరపలో వచ్చే తెగుళ్లు, వాటి యాజమాన్య పద్ధతులను తెలియజేశారు. అనంతరం సాంకేతిక సమాచార కరదీపికలను అందజేశారు. కార్యక్రమంలో ఏఓ ప్రసన్న రంగలక్ష్మి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు అనూరాధ వెలుగొండయ్య, పార్లపల్లి సిద్దానభి, వ్యవసాయ సహాయకులు అరవింద్ కుమార్, వెంకటేశ్వరరెడ్డి, రైతు ఉత్పత్తిదారుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాల వద్ద రద్దీ



క్యూ కట్టిన కనెక్షన్‌దారులు

గిద్దలూరు రూరల్: కేంద్ర ప్రభుత్వం గ్యాస్ కనెక్షన్ కలిగిన ప్రతి ఒక్కరూ ఆధార్ నంబర్‌ను ఈకేవైసీ చేయించుకోవాలని ప్రకటించడంతో గ్యాస్ కనెక్షన్‌దారులు పట్టణంలోని ఎస్‌వీఎస్ ఎస్ భారత్ గ్యాస్, శ్రీరామ భారత్ గ్యాస్ కార్యాలయాల వద్ద గురువారం పెద్ద ఎత్తున గుమిగూడారు. గ్యాస్ పుస్తకం, ఆధార్ కార్డు నంబర్‌తో అనుసంధానం చేయించాలని క్యూ కట్టారు. వారిని అదుపు చేయలేక గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు తలనొప్పిగా మారింది. ప్రభుత్వం డిసెంబర్ 31 లోపు చేయించుకోవాలని చెప్పిందని ముందు తమది చేయండి అంటూ తోపులాడుకుంటున్నారు. ఏజెన్సీ వారు మార్చి 31 వరకు గడువు పెంచుతారని ఎంత చెప్పినా వినిపించుకోకుండా ఎగబడుతున్నారు.

ఎఫర్డ్ సంస్థ ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీ



విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న సంస్థ ప్రతినిధులు

పెద్దదోర్నాల: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఎఫర్డ్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో ఆ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జేవీ మోహనరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థినులకు సైకిళ్లు ఉపయోగపడతాయని చెప్పారు. తిమ్మాపురం, బినముక్కల చెందిన 75 మంది విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఎంఈఓ మస్తాన్‌నాయక్, ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, ఎఫర్డ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకట బాబూరావు, ఎఫర్డ్ స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ సుబ్రహ్మణ్యం, పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, ఎఫర్డ్ ఏరియా కో ఆర్డినేటర్ జగన్‌తో పాటు ఉపాధ్యాయులు నాగమూర్తి, వెంకటశివ, ఆవులయ్య, ప్రేమ్‌చంద్, హెచ్ రామానాయక్ పాల్గొన్నారు.

చెంచులు యాప్‌లో పేర్లు నమోదు చేసుకోవాలి

యర్రగొండపాలెం: శ్రీశైలం ఐటీడీఏ పరిధి చెంచు గూడేల్లో నివశిస్తున్న చెంచులకు సొంతింటి కళ నెరవేర్చేందుకు ప్రధానమంత్రి-జన్ జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (పీఎం-జన్ మన్) కింద గృహాలు మంజూరు కోసం మండల హౌసింగ్ అధికారులు మొబైల్ సర్వే నిర్వహిస్తున్నారని ఎస్‌ఆర్‌ఈజీఎస్ (చెంచు) ఏపీవో నాగేశ్వరరావు గురువారం తెలిపారు. 2024 జనవరి 5వ తేదీ వరకు ఈ సర్వే జరుగుతుందని, సర్వే జరిగే సమయంలో చెంచులు తమ ఇంటి వద్దే ఉండి పక్కా గృహాలకు అవసరమైన ఆధార్‌కార్డ్, రేషన్‌కార్డ్, జాబ్‌కార్డ్, ఇంటి పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఇంటిపట్టా, ఇల్లు లేనివారు తమకు ఉన్న స్థలం హద్దుల వివరాలను తెలిపి మొబైల్ యాప్‌లో నమోదు చేసుకోవచ్చన్నారు. మొబైల్ సర్వేలో అర్హులైన చెంచులను మిస్ చేయకుండా హౌసింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్, వైకేపీ, సచివాలయాల సిబ్బంది సర్వే చేసే సిబ్బందికి సహకరించాలని ఐటీడీఏ పీవో బి.రవీంద్రరెడ్డి ఆదేశించారని ఆయన వివరించారు.

కందిలో సస్యరక్షణ చర్యలు

తాళ్లూరు (ముండ్లమూరు): కంది పంట ప్రస్తుతం పూత, పిందె దశలో ఉన్నందున తప్పనిసరిగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయాధికారి ప్రసాదరావు సూచించారు. మండలంలోని మల్కాపురం, రజానగరం గ్రామాల్లో గురువారం ఆయన కంది పైరును పరిశీలించారు. ఈ సందర్భంగా పైరులో పురుగు ఉనికిని బట్టి క్లోరిఫైరిఫాస్ 2.5 మి.లీను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రైతులు అప్రమత్తంగా ఎప్పటికప్పుడు పురుగును పరిశీలించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు.

శాస్త్రి కుటుంబానికి వైఎస్సార్ టీఎఫ్ చేయూత



శాస్త్రి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న అసోసియేషన్ సభ్యులు

పొదిలి: పొదిలి మండలానికి చెందిన వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ క్రియాశీలక సభ్యుడు డీవీఎస్ శాస్త్రి ఇటీవల అకాల మరణం చెందారు. శాస్త్రి కుటుంబ సభ్యులకు వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ అండగా నిలిచింది. ఈ మేరకు గురువారం శాస్త్రి కుటుంబ సభ్యులను అసోషియేషన్ సభ్యులు పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసోసియేషన్ అభివృద్ధికి శాస్త్రి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు తక్షణ ఆర్థిక సాయం కింద రూ.75 వేలు అందజేశారు. వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డి మాట్లాడుతూ.. శాస్త్రి మరణం ఉపాధ్యాయ యూనియన్‌కు తీరని లోటన్నారు. శాస్త్రికి దివంగత సీఎం వైఎస్సార్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంటే ఎనలేని అభిమానమన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మట్టిగుంట మహేశ్వరరావు, పర్వతం రమణారెడ్డి, రాష్ట్ర అసోషియేషన్ సభ్యులు వరిమడుగు వెంకటరామిరెడ్డి, పెద్దిరాజు, జిల్లా నాయకులు కృష్ణప్రసాద్, పొదిలి, కొనకనమిట్ల మండల నాయకులు పి.రామ్‌గోపాల్‌రెడ్డి, యోగిరెడ్డి, కేవీ నారాయణ, శివారెడ్డి, బాదం రఘురామిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ప్రేమ్‌కుమార్, రమేష్‌రెడ్డి, బాషా, కె.శ్రీనివాసులరెడ్డి, పి.శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

మిరప తోటల పరిశీలన



ఓబులక్కపల్లిలో మిరప తోటలను పరిశీలిస్తున్న సంధ్య

పొదిలి రూరల్: పొదిలి మండలంలోని కంభాలపాడు, ఓబులక్కపల్లి గ్రామాల్లో సాగు చేసిన మిరప తోటలను గురువారం ఉద్యానశాఖ అధికారి డి.సంధ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు కొన్ని సూచనలు, సలహాలు చేశారు. ప్రస్తుతం మిరప తోటల్లో బొబ్బర, కుచ్చు తెగులు ఎక్కువగా వస్తున్నాయని రైతులకు సూచించారు. రైతులు మిరప పంటలో ఎక్కువగా సేంద్రియ మందులను పిచికారీ చేస్తున్నందు వల్ల బొబ్బర తెగులు వస్తోందని చెప్పారు. భాస్వరం ఉండే ఎరువులను తక్కువ మోతాదులో నాలుగైదు దఫాలుగా వేసుకోవాలని సూచించారు. నీలి, పసుపు రంగు జిగురు అట్టలను ప్రతి సాలుకు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వీఏఏలు తేజ, సుమన్, రైతులు పాల్గొన్నారు.

గొట్లగట్టుకు చేరిన అయోధ్య అక్షతలు



అక్షతలను తీసుకెళ్తున్న గ్రామస్తులు



గ్రామాలకు తీసుకెళ్తున్న అక్షతలు

కొనకనమిట్ల: అయోధ్యలో రామ మందిరం అక్షతలు గురువారం గొట్లగట్టు గ్రామానికి చేరాయి. మండల ఆర్యవైశ్య సంఘ నాయకుడు, మాజీ ఎంపీటీసీ గోనుగుంట్ల శ్రీనివాసులు పర్యవేక్షణలో అయోధ్య నుంచి తెచ్చిన రాములోరి అక్షతలను బస్టాండ్ సెంటర్ నుంచి గ్రామంలోని రాముల వారి గుడికి జైశ్రీరామ్ నినాదాల నడుమ తీసుకెళ్లారు. ఆదివారం అక్షతలకు గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘ కన్వీనర్ కె.వెంకటసుబ్బారావు(ఎంఆర్‌కే), గ్రామ పెద్దలు పొదిలి మాలకొండ్రాయుడు, ఉడుముల కాశిరెడ్డి, కనమర్లపూడి బాలాంజినేయులు, వంకాయలపాటి మాలకొండయ్య, పోలసాని నారాయణరెడ్డి, వాగిచెర్ల రాంబాబు, మాడిశెట్టి వెంకటేశ్వర్లు, చీతిరాల శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గ్రామాలకు అయోధ్య అక్షింతలు

త్రిపురాంతకం: అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంటింటికీ అక్షతలు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం నుంచి అక్షతలు రామసేవకుల ద్వారా గ్రామాలకు పంపిణీ చేశారు. అక్షతలు తీసుకెళ్లేందుకు వచ్చిన రామసేవకులు రామాలయం నుంచి ర్యాలీగా బయల్దేరి గ్రామాలకు వెళ్లే కార్యక్రమం నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం ప్రసాదాలు అందజేశారు. అయోధ్య తీర్థక్షేత్ర ట్రస్ట్, వీహెచ్‌పీకి చెందిన కేవీ రమణారెడ్డి, గురస్వామి, శేషగిరిరావు, రమేష్, వెంగళరెడ్డి, కృష్ణమూర్తి, నరిసింహారావు, హనుమంతరావు, సుశీల, వరలక్ష్మి పాల్గొన్నారు.

రైతులు, కౌలు రైతుల సంక్షేమానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య

త్రిపురాంతకం: రైతులు, కౌలు రైతుల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య పేర్కొన్నారు. త్రిపురాంతకంలో రైతు సంఘ జిల్లా మహాసభలు ప్రారంభ సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయానికి మౌలిక సదుపాయలు కల్పించాలని రామచంద్రయ్య అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ మాట్లాడుతు 50 సంవత్సరాలు నిండిన రైతులకు పది వేల రూపాయల పెన్షన్ అందించాలన్నారు. రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు డి.శ్రీనివాస్,కార్యదర్శి హనుమారెడ్డి, సంఘ నాయకులు యాసిన్, రామయ్య, నారాయణ, కొండయ్య,లక్ష్మి, రవనమ్మ, గురునాథం ,తిరుమలయ్య పాల్గొన్నారు.